లాంగ్ లివ్ రామన్న

- పండుగలా కేటీఆర్ జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పేదలకు దుప్పట్ల పంపిణీ
- వృద్ధాశ్రమాల్లో అన్నదానం

హుజూరాబాద్ రూరల్: కేక్ కట్ చేస్తున్న గందె రాధిక, బండ శ్రీనివాస్ తదితరులు

కార్పొరేషన్: వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పొన్నం అనిల్, నాయకులు

కార్పొరేషన్/కలెక్టరేట్/ చొప్పదండి/ రామడుగు/ మానకొండూర్/శంకరపట్నం/ గన్నేరువరం/ ఇల్లందకుంట/ చిగురుమామిడి/ తిమ్మాపూర్/ హు జూరాబాద్ రూరల్/ సైదాపూర్/ గంగాధర/ జూలై 24: కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదినోత్సవాన్ని బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు పండుగలా జరుపుకున్నాయి. నగరంతో పాటు అన్ని పట్టణాలు, మండలాల్లో పార్టీ నాయకులు కేక్‌లు కట్ చేశారు. రామన్న వందేండ్లు వర్ధిల్లాలంటూ ఆలయాల్లో పూజలు చేశారు. గిఫ్ట్ఏ స్మైల్ కింద వృద్ధులు, అనాథశ్రమాల్లో అన్నదానం చేశారు. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కరీంనగర్ 33 డివిజన్ భగత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు ఆఫీసు వద్ద మేయర్ వై సునీల్ రావు కేక్ కట్ చేశారు. తెలంగాణచౌక్‌లో బీఆర్ఎస్ నగరాధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణచౌక్‌లో మేయర్‌తో పాటు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్‌సింగ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేయర్, మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేటీఆర్ జన్మదినం మనందరికీ పండగ రోజు అని అభివర్ణించారు. 9వ డివిజన్‌లో కార్పొరేటర్ ఐలేందర్‌యాదవ్ పారిశుధ్య కార్మికులకు కోళ్లను పంపిణీ చేశారు. వేడుకల్లో మాజీ గ్రంథాలయ చైర్మన్ పీ అనిల్‌గౌడ్, కార్పొరేటర్లు ఏదుల్ల రాజశేఖర్, సుధగోని మాధవికృష్ణాగౌడ్, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, కుర్ర తిరుపతి, నాంపల్లి శ్రీనివాస్, వాల రమణారావు ఉన్నారు. మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో పొన్నం అనిల్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం 200 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్వీ ఎస్‌యూ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, నారదాసు వసంతరావు, సోమిరెడ్డి రాజనరేశ్‌రెడ్డి, పటేల్ సుదీర్‌రెడ్డి, గుర్రం అరుణ్‌గౌడ్, రవిగౌడ్, సతీశ్ , దినేష్ ఉన్నారు. కలెక్టరేట్: మైనార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఎజాజ్ కార్ఖానగడ్డలో కేక్‌కోశా రు. వృద్ధాశ్రమంలో పండ్లు, పాలు పంపిణీ చేశారు. నాయకులు అక్బర్‌ఖాన్, రఫీయొద్దిన్, అజాం, రహమతుల్లా, అక్రం పాల్గొన్నారు.

చొప్పదండిలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. గుమ్లాపూర్ ఎక్స్‌రోడ్‌లో మొక్కలు నాటారు. కౌన్సిలర్ కొత్తూరి మహేశ్, నేతలు ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కొత్త గంగారెడ్డి, బందారపు అజయ్ కుమార్‌గౌడ్, మాచర్ల వినయ్, నలుమాచు రామక్రిష్ణ, ఏనుగు స్వామిరెడ్డి, మహేశుని మల్లేశం, గాండ్ల లక్ష్మణ్, సీపెల్లి గంగయ్య, గొల్లపల్లి శ్రావణ్‌కుమార్,కొత్తూరి నరేశ్, బత్తిని సంపత్, జహీర్, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, పెద్దెల్లి అనిల్, మహేశ్, నరేశ్ రావన్, నితిశ్ ఉన్నారు. మానకొండూర్‌లోని పల్లెమీద చౌరస్తావద్ద పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయులు ఆడప శ్రీనివాస్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, పిట్టల మధు, దేవ సతీశ్‌రెడ్డి, పడాల సతీశ్‌గౌడ్, గుర్రం కిరణ్‌గౌడ్, శేఖర్, వెం కటస్వామి, అభిలాష్, రహమత్ అలీ, ఆరెపల్లి కిరణ్ పాల్గొన్నారు. హుజూరాబాద్ రూరల్: హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు అపరాజ ముత్యంరాజు, కల్లెపెల్లి రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి లా వణ్య, ముక్కపల్లి కుమార్, కొయ్యడ శ్రీదేవి, కమలా కర్‌ధర్‌గౌడ్, వర్ధినేని రవీందర్‌రావు, లక్ష్మణ మూర్తి, తొగరు శివక్రిష్ణ ఉన్నారు.

రామడుగు మండలంలోని కొరటపల్లిలోని తన నివాసంలో మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ దంపతులు మొక్కలు నాటారు.

శంకరపట్నం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. జై తెలంగాణ..లాంగ్ లివ్ కేటీఆర్.. అంటూ నినాదాలు చేశారు. నాయకులు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, మేకల కుమార్, ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, పోచ య్య, మల్హాల్‌రావు, గుర్రం శ్రీకాంత్, గు గ్రం శ్రీనివాస్, చెరుకు వెంకటేశం, బుద్దార్థి సంపత్, గజెల్లి హన్మంతు, పార్థసారధి, లక్ష్మయ్య, బూర్ల మొగిలి, శ్రీనివాస్, రవి ఉన్నారు.

ఇల్లందకుంట రామాలయ ఆవరణలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందాల కొంరెల్లి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు రాంస్వరణ్‌రెడ్డి, కుమార్, మాజీ సర్పంచులు మొగిళి, రాజు, రాజిరెడ్డి, కుమార్, అన్వేష్ ఉన్నారు.

చిగురుమామిడి బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య కేక్ కట్ చేశారు. ఇక్కడ జంగా వెంకటరమణారెడ్డి, పెనుకుల తిరుపతి, కరివేద మహేందర్‌రెడ్డి, ముక్కెర సదానందం, తాటికొండ సందీప్ రెడ్డి, సర్వర్ పాషా, లక్ష్మీనారాయ ణ, శివప్రసాద్, సంపత్‌రెడ్డి, తిరుపతి లక్ష్మణ్, వెంకటేశం, రాజిరెడ్డి, కొమురయ్య ఉన్నారు.

సైదాపూర్‌కొత్తబస్టాండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

గన్నేరువరం,జూలై 24: గుండ్లపల్లిలో గూడెల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నేతలు చింతల రవి, మహ్మద్ రఫీ, శంకర్, పంబాల ఎల్లయ్య, గుర్రం సంపత్, ఎండీ రజాక్, ఎండీ షఫీ, చింతల మహేశ్, యాట శ్రీనివాస్, బోయిన సంపత్, ఐలయ్య, పోతు సంతోష్, కైరాత్, శేఖర్, సంపత్, పొన్నం మధు, దేవరాజ్, పోచయ్య ఉన్నారు.

తిమ్మాపూర్‌లోని బీఆర్ఎస్ ఆఫీసులో కేకు కోసి సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, నాయకులు ఉల్లెంగుల ఏకానందం, పాశం అశోక్‌రెడ్డి, బేతి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం అనిల్‌గౌడ్, రవీందర్, పెట్టం రమేశ్ పాల్గొన్నారు.

గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నేతలు వేముల అంజి, వేముల దామోదర్, రామిడి సురేందర్, నజీర్, ముక్కెర మల్లేశం, వడ్లూరి ఆదిమల్లు, మల్లయ్య, అబ్బాస్, గడ్డం ఆనంద్, గంగాధర వేణు, ద్యావ సంజీవ్, మోహన్ ఉన్నారు.

మానకొండూర్: కేక్ కట్ చేస్తున్నా నాయకులు

తిమ్మాపూర్: కేక్ తినిపించుకుంటున్న నాయకులు

చొప్పదండి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గంగాధర: మొక్కలు నాటుతున్న నాయకులు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్‌రావు

రాజేందర్‌రావు

రాంనగర్ జూలై 24 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అ న్యాయం జరిగిందని కరీంనగర్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. రూ. 48 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆరోపించారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీ లను గెలిపించినా ఏ ఒక్క ప్రాజెక్టుకు కేటాయింపు లు జరపలేదని విమర్శించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పట్టింపులేని తనంతో వ్యవహరించినట్లు స్పష్టమవుతున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరుపనందుకు బాధ్యత వహిస్తూ తెలంగాణ బీజేపీ ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణకు అన్యాయం జరిగిందనడం అవాస్తం

విద్యానగర్, జూలై 24 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్, బీఆర్ఎస్, ఒక సెక్షన్ మీడియా చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఒక ప్రకటనలో కొట్టిపారేశారు. కేంద్రం ప్రతీ పథకానికి ఖర్చు చేసే నిధుల్లో కరీంనగర్ సహా తెలంగాణకూ వాటా ఉంటుందనే విషయం మరిచిపోవద్దన్నారు. కరీంనగర్ నుంచి వరంగల్, ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట నేషనల్ హైవే, కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణం, రైల్వే స్టేషన్ ఆధునీకరణ, స్మార్ట్ సిటీ నిధులు కేంద్రానివేనన్నారు. కరీంనగర్ నుంచి జగిత్యాల రహదారి నిర్మాణానికి బడ్జెట్ లోనూ మరిన్ని నిధులు వస్తాయని చెప్పారు. ఇకనైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అవకాశవాద రాజకీయాలు మానుకోవాలన్నారు.

'జ్యోతిష్మతి'లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

తిమ్మాపూర్ రూరల్,జూలై 24: మండలంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కాలేజీలో నిర్వహించిన శాప్ ఎడ్యునెట్ ఫౌండేషన్ టాస్క్ సెంటర్ ఆఫ్ ఎ క్సలెన్స్ ఆన్ ఎమర్జింగ్ టెక్నాలజీ ద్వారా ఓరియంటేషన్ ప్రోగ్రాంను ఎడ్యునెట్ ఫౌండేషన్ కంపెనీ సీనియర్ టెక్నికల్ మేనేజర్ చాందిక మోహన్, మాస్టర్ ట్రైనర్ సుమిత్, సునీల్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో టెక్నికల్ రంగాల్లో అతి సులువుగా ఉద్యోగాలు పొందాలని సూచించారు. కరస్పాండెంట్ సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ రావు, డీన్ వైశాలి, సీఎస్ఈ విభాగాధిపతి జగదేశన్ , విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి: చాడ

చిగురుమామిడి, జూలై 24: కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మోదీ సర్కార్ మొండిచెయ్యి చూపిందని సీపీఐ జాతీయ కార్యవర్గ స భ్యుడుచాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. సుందరగిరిలో బుధవారం విలేకరులతో మాట్లా డారు. బీజేపీని నమ్మి తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లల్లో గెలిపించారని అన్నారు. విభజన చట్ట ప్రకారం బయ్యారం స్టీల్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, కాళేశ్వరం పాలమూరు ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలు గుణపాఠం చె బుతారని హెచ్చరించారు. అనంతరం చిగురుమామిడిలో ముడికే ఐలయ్య యాదవ్, సుందరగిరిలో శ్రీమూర్తి రమేశ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటానని హామీ ఇచ్చా రు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మిరెడ్డి, మాజీ కార్యదర్శి తేరాల సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు ముక్కెర సదానందం, చందవేని మల్లేశం, తాళ్లపల్లి చంద్రయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ సంస్థ పద్మ పూజిత ఫైనాన్స్ & వీల్స్ మార్ట్ కరీంనగర్‌లో పని చేయుటకు ఇంటర్/ITI/డిప్లొమా/డిగ్రీ చదువుకున్న యువకులకు ఉద్యోగాలు. జీతం: (13 వేలు-16 వేల వరకు), పెర్ఫార్మెన్స్, ఇన్సెంటివ్స్, నాన్-లోకల్స్ కోసం వసతి, బోనస్, మెడికల్ ఇన్సూరెన్స్ కలదు. 1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-(M), 2) సేల్స్ కౌంటర్ క్యాషియర్-(M), 3) కలెక్షన్ లైన్ ఎగ్జిక్యూటివ్స్-(M), 4) కలెక్షన్ లైన్ కో-ఆర్డినేషన్ ఎగ్జిక్యూటివ్-(M). 2 వీలర్ షోరూమ్ లేదా ఆటో ఫైనాన్స్ ఫీల్డ్‌లో Exp. ఉన్న అభ్యర్థులకు అవకాశం కలదు. వయస్సు: 20-35 సం||ల వారు. ఇంటర్వ్యూ తేది: 26 జూలై, 2024. అడ్రస్: వీల్స్ మార్ట్, D.No. 8-7-336/A, RK ధమాకా సేల్ ప్రక్కన, ICICI బ్యాంక్ దగ్గర, కోతిరాంపూర్ నుండి కమాన్ రోడ్, కోతిరాంపూర్, కరీంనగర్, సంప్రదించండి: 8977939475 / 9154271244.

NT-325771

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

రాజేశ్వరావు వర్ధంతి

హుజూరాబాద్, రూరల్, జూలై24: మాజీ ఎంపీ వొడితల రాజేశ్వరావు 13 వ వర్ధంతి వేడుకలు అయన మను మడు ప్రణవ్‌బాబు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్ట ణం లోని సైదాపూర్ రోడ్డులో గల అయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరపెల్లి మోహన్, ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ఉన్నారు.

కూలీ రేట్లు పెంచాలి

కరీంనగర్ రూరల్: జూలై 24: కూలీ రేట్లు పెంచాలని చామనపల్లిలో ప వర్‌లూమ్ కార్మికులు బుధవారం గ్రామంలో ర్యాలీ తీశారు. సీఐటీయూ గ్రామ శాఖ అధ్యక్షుడు దూడం గంగాధర్ మాట్లాడుతూ 10 రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తున్న యాజమా నులు స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ విఫలం

చిగురుమామిడి, జూలై 24: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల్లో విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. చిగరుమామిడిలో పార్టీ మండ లాధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. కొందరు అవగాహన లేని నాయకులు కేంద్ర బడ్జెట్‌పై అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

విద్యానగర్, జూలై 24 : పద్మనగర్‌లో 2011లో మంచినీటి సరఫరా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని పద్మనగర్ మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ మడుపు మో హన్ బుధవారం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇప్పుడు ఆ రూంను స్టోర్ రూంగా వాడుతున్నారన్నారు.

గంగాధర మండల పరిషత్‌లో ట్రైనీ కలెక్టర్

గంగాధర, జూన్ 24: గంగాధర మండల పరిషత్ ఆఫీసును ట్రైనీకలెక్టర్ అజయ్‌యాదవ్ బుధవారం సం దర్శించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగామండల పరిషత్‌లో పరిపాలన తీరును తెలుసుకున్నారు. ఇక్కడ ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్ధన్‌రెడ్డి ఉన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

శంకరపట్నం, జూలై 24: తాడికల్‌లో బుధవారం రాణవేని గణేశ్ నిరుపేద క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఇక్కడ సీనియర్ క్రీడాకారుడు రాణవేని ఓదెలు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

'గౌరవెల్లి' భూసేకరణలో వేగం పెంచాలి

మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, జూలై 24: గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణ పనుల్లో వేగం పెంచి, గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. భూసేకరణ పనులపై బుధవారం ఎస్డీసీ, నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పనులు సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇబ్బందులెదురైతే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తగిప చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు భూసేకరణ పనులు ఎంతవరకు వచ్చాయి. ఇంకా ఎన్ని ఎకరాల భూమి సేకరించాల్సిన అవసరమున్నది, ఎప్పటివరకు పూర్తి చేస్తారని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఎల్ఎండీ ఈఎన్‌సీ శంకర్, ఎస్ఈ శివకుమార్, ఎస్డీసీ కిరణ్‌ప్రకాశ్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

కొత్తపల్లి, జూలై 24 : గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా యువతకు కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి సూచించారు. డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై ముద్రించిన కరపత్రాన్ని బుధవారం స్టేషన్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. డ్రగ్స్ సేవించే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేశ్ పటేల్, తిరుపతి, నాయకులు వినోద్ నాయక్, రాజేందర్, రాంసింగ్, రాజు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

తిమ్మాపూర్, జూలై24: మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పాలిటెక్నిక్ కోర్సులు చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డీ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రకాష్‌రెడ్డి, వినోద్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, హెచ్ఓడీలు ఉన్నారు.

సురక్షిత డ్రైవింగ్‌తోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

తెలంగాణచౌక్,జూలై 24: సురక్షితమైన డ్రైవింగ్‌తోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ స్రవంతి పేర్కొన్నారు.ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ బస్టాం డ్ అవరణలో గల డిపో-2లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవ తప్పిదాల కారణంగా అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రైవర్లు ఆరోగ్య నియమాలను పాటించాలన్నారు. ఆర్ఎం సుచరిత మాట్లాడుతూ ఆర్టీసీ కి ప్రమాద రహిత సంస్థగా గుర్తింపు ఉందని, ప్రయాణికులను సురక్షితం గా గమ్యస్థానం చేర్చినప్పుడే సంస్థ మీద విశ్వాసం కలుగుతుందన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. కార్యక్రమంలో డీఎం మల్లయ్య, సూపర్‌వైజర్లు నజీర్, విజయలక్ష్మి, కమల ఉన్నారు.

నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకోవాలి

వీణవంక, జూలై 24: ఇటీవల ఏకధాటిగా కురిసిన వర్షానికి ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు గట్టు రవీందర్ కోరారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రవీందర్ ఇల్లు మంగళవారం సగానికి పైగా కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కాగా ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ఎస్‌యూలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న విద్యార్థి నాయకులు

కమాన్‌చౌరస్తా, జూలై 24: శాతవాహన యూనివర్సిటీలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపెల్లి సాయికుమార్, మర్రి గంగా కళ్యాణ్, వినోద్, కృష్ణ, మొగిలి, తరు ణ్, సురేందర్, శంకర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయవద్దు

మాట్లాడుతున్న డెయిరీ ఏజీఎం సుధాకర్

హుజూరాబాద్, జూలై 24: నాగార్జున డెయిరీపై కొందరు నిరాధార ఆరోపణలు చేస్తు న్నారని, డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ ఆక్షేపించారు. అవసరమైతే డెయిరీకి వచ్చి పాల ఉత్పత్తులను పరీక్షించుకోవచ్చన్నారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. డెయిరీని ఏర్పాటు చేసిన మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు ఎందరో దళిత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకుంటున్నాడని గుర్తు చేశాడు. ప్రతినెలా శాంపిల్స్‌ను ల్యాబ్ కు పంపించి వారి ఆదేశాల మేరకే స్వచ్ఛమైన పాలనను సరఫరా చేస్తున్నామన్నారు. గతంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు తిప్పారపు సంపత్. ప్రజా ఆరోగ్య సమితి పేరిట స్వచ్ఛంద సంస్థ నడుపుతున్నానని ఖర్చుల కోసం రూ 2లక్షలు ఇవ్వాలని కూడా డిమాండ్ చేశాడని చెప్పారు. ఈ విషయంపై ఆధారాలతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అతనిపై కేసు నమోదు చేసి జైల్లో వేశారని, అదే కక్ష సాధింపులో భాగంగా తమ డెయిరీ పై ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పాటు నిరాధారణ ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. డెయిరీ సిబ్బంది రజనీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సం తోష్, శివకుమార్, భిక్షపతి, తిరుపతి, రాహుల్, రాజేశ్వరరావు, సందీప్ పాల్గొన్నారు.

అధారాలు ఉంటే కేసు పెట్టండి

కాంగ్రెస్ యూత్ నాయకుడు తిప్పారపు సం పత్‌పై అధారాలు ఉంటే కేసుపెట్టాలని కాం గ్రెస్ అధికార ప్రతినిధి, రిటైర్డ్ సీఐ దాసరి భూ మయ్య పేర్కొన్నారు. నాగార్జున డెయిరీ ఉత్పత్తులపై అనుమానాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదు చేశాడే తప్పా నగదు డిమాండ్ చేయలేదని చెప్పారు. అయన వెంట ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు రాంచంద్రం, జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి చెస్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థులతో హెచ్ఎం

కొత్తపల్లి, జూలై 24 : విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీల్లో పారమిత విద్యార్థులు మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ పేర్కొన్నారు. 2వ వ తరగతి చదువుతున్న డీ శ్రీతన్ ప్రథమ, 5 వ తరగతి కి చెందిన నాగత్రిభువణి, అభిజ్ఞులు ద్వితీయ స్థానం, 6 వతరగతి చదువుతున్న బీ అమన్ రామ్ ప్రథమ స్థానం సాధించారు. వీరిని పాఠశాలల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు అభినందించారు.

కామన్ సర్వీస్ సెంటర్‌ను వినియోగించుకోవాలి

సీఎస్‌సీని ప్రారంభిస్తున్న కేడీసీసీబీ సీఈవో

కరీంనగర్ రూరల్: జూలై 24: కామన్ సర్వీస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బీ సీఈవో ఎన్ సత్యనారాయణ రావు ప్రజలకు సూచించారు. బుధవారం కరీంనగర్ మండలం దుర్శేడ్ సహకార సంఘ కార్యాలయంలో కామన్ సర్వీస్‌సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిలో 386 సేవలను అందిస్తున్నారని తెలిపారు. డిజిటల్ పాస్‌బుక్, వన్‌బీ, పహణీ, ఈసీ, పాన్‌కార్డు, ఓటర్ కార్డు, ట్రావెలింగ్ టికెట్లు, ట్రైన్, ఎయిర్ బస్సు, ఆర్టీసీ బస్సు టికెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో దుర్శేడ్ విండో చైర్మన్ తోట తిరుపతి, రిసోర్స్ పర్సన్ గీట్ల సత్యనారాయణ, కేడీసీసీబీ నాక చౌరస్తా సిబ్బంది, దుర్శేడ్ సీఈవో వేణు, సుంకిశాల సంపత్‌రావు, గాజుల అంజయ్య, గోనె నర్సయ్య ఉన్నారు.

క్షణక్షణం భయం భయం

గంగాధర, జూన్ 24 మండలంలోని నారాయణపూర్ గ్రామస్తులు క్షణక్షణ భయం భయంగా గడుపుతున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో నారాయణపూర్ రిజర్వాయర్‌లోకి భారీగా వరదనీరు చేరుతోంది. కాగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండితే రిజర్వాయర్ కట్ట కింద ఉన్న తమకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు తెలిపారు. గతంలోను రిజర్వాయర్ నిండి ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికారులు కట్టకు గండికొట్టి నీటిని మళ్లించడంతో పాటు గ్రామస్తులను పురావాస కేంద్రానికి తరలించిన విషయాన్ని గుర్తు చేశారు. కాగా నేడో రేపో రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉన్నందునా ప్రభుత్వం గ్రామస్తుల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

తెలంగాణచౌక్,జూలై 24: యాదవులకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ను యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

రాంనగర్ జూలై 24: అనారోగ్యం తో మరణించిన కానిస్టేబుల్ వేముల సంతోష్‌కుమార్ కుటుంబానికి అతనితో పాటు పోలీస్ శాఖలో చేరిన సిబ్బంది అండగా నిలిచారు. 1996లో తిరుపతి ట్రైనింగ్ సెంటర్ బ్యాచ్ కు చెందిన కానిస్టేబుళ్లు రూ. 55 వేలను సంతోష్ కుమార్ సతీమణికి అందజేశారు. ఇక్కడ శంకర్, వేణు, శ్రీనివాస్, శేఖర్, ప్ర భాకర్, రంగారావు, అన్వర్, మోహన్ లాల్, శ్రీను, శేఖర్, పరశురామ్, రామస్వామి, మల్లయ్య, ఒస్కుల శ్రీను ఉన్నారు.

కేసు నమోదు

గన్నేరువరం,జూలై24: మండలకేంద్రంలోని మాల కుంట తవ్వి చెరువు కబ్జాకు యత్నించిన మాజీ సర్పంచ్ భర్త పుల్లెల లక్ష్మణ్, మంగారపు లచయ్య, గరిగే రాయమల్లు, దొగ్గాలి లక్ష్మణ్ పై నీటి పారుదల ఈ రాజుకుమార్ ఫిర్యాదు మేరకు ఈనెల18న ఎస్ఐ నరేశ్ కేసు నమోదు చేశారు. కాగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

యువకుల నిజాయతీ

హుజూరాబాద్ రూరల్,జూలై24: ఆర్టీసీ బస్సులో దొరికిన రూ 2లక్షలను పోలీసులకు అప్పగించి నిజాయతీ చాటుకున్నారు యువకులు. సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన విలసాగరం ప్రమోద్, మోర ఉదయ్‌కుమార్ పరకాల నుంచి హుజూరాబాద్‌కు ఆర్టీసీ బస్సులో వచ్చారు. బస్టాండ్‌లో బస్సు దిగుతుండగా బ్యాగ్ కనబడ్డది. తెరచి చూడగా రూ 2 లక్షలు ఉన్నాయి. దీంతో అ యువకులు హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ హైమద్ అలీకి అప్పగించారు.

బిల్లులు విడుదల చేయాలి

కలెక్టరేట్, జూలై 24: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు సత్వరమే విడుదల చేయాలని, తెలంగాణ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మంకమ్మతోటలోని సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన త్రైమాసిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా కొనసాగే ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉ దారగుణంతో వ్యవహరించాలని కోరారు. ఇందులో ఉమ్మడి జిల్లా ప్రతినిధులు మహ్మద్ ఇర్ఫాన్, సర్వర్, రాఘవేంద్రరావు, నీలకంఠం, ముక్కెర మనోహర్, వెల్మ మల్లారెడ్డి, చెప్యాల రాజవీరు, నిఖిల్ కుమార్ ఉన్నారు.

'డీఎంహెచ్‌వో'లో బదిలీలు

విద్యానగర్, జూలై 24: డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆఫీసులో డీఎల్‌వోగా పని చేస్తున్న డాక్టర్ దివ్యశ్రీని కరీంనగర్‌కు బదిలీ చేశారు. డీఎంహెచ్‌వో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా సిద్దిపేట నుంచి రాంచందర్, మంచిర్యాల నుంచి స్టాటికల్ ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు, ఏఎస్వో రామాంజనేయులు, పీవోడీటీగా డాక్టర్ ఉమశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.